


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :169 | ఆదివారం 22 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695



# స్వతంత్ర భారత చరిత్రలోనే

## విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ



● టెక్ దిగ్గజాల మక్కువతో హైదరాబాద్ ఐటీ రంగంలో బెంగళూరును దాటింది ● వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం ● 15 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు.. పారదర్శక పాలనకు తెలంగాణ నిదర్శనం ● కేసీఆర్ ఎఫెక్ట్‌తో అభివృద్ధిలో అగ్రస్థానంలో తెలంగాణ: ఆక్స్‌ఫర్డ్ ఫోరంలో కేటీఆర్

2లో

**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు.



# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి భారీ ఊరట

**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట దక్కింది. క్వారీ యజమానిని బెదిరించారనే కేసులో కోర్టు కీలక తీర్పును వెలువరించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను ఖాజీపేట రైల్వేకోర్టు తిరస్కరించడంతో పాటు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించారన్న కేసులో పోలీసులు శనివారం ఉదయం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సుబేదారి పోలీసులు ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకొని వరంగల్‌కు తరలించారు. మనోజ్‌రెడ్డి అనే వ్యాపారిని రూ.50లక్షలు ఇవ్వాలంటూ బెదిరించాడని అతని భార్య సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్ 308(2), 308(4), 352 కింద కేసులు నమోదు చేశారు. ఈ ఆరోపణలపై కేసు నమోదు చేసిన పోలీసులు కౌశిక్‌రెడ్డి అరెస్టు చేశారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో హాజరుపరిచారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు రిమాండ్‌ను ఖాజీపేట రైల్వేకోర్టు న్యాయమూర్తి తిరస్కరించి.. బెయిల్‌ను మంజూరు చేశారు.

# ప్రణీత్‌రావును మరోసారి విచారించిన సిట్



**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు మరోసారి విచారించారు. 5 గంటల పాటు ప్రణీత్ రావును సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఉదయం 11గంటలకు హాజరయిన ప్రణీత్ రావు...విచారణ ముగిసిన తర్వాత సాయంత్రం 4గంటలకు తిరిగి వెళ్లిపోయారు. ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారు, అప్పటి పోలీసు ఉన్నతాధికారుల ప్రమేయం ఈ వ్యవహారంలో ఏ మేరకు ఉందనే కోణాల్లో విచారణ కొనసాగినట్లు సమాచారం.

# ఆర్టీసీ పరిరక్షణ కార్మిక చట్టాల రక్షణ కోసం పోరాటాలు

### ఎఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య పిలుపు




**ఖమ్మం టౌన్,21 జూన్ (కెరటం న్యూస్):** ప్రజా రవాణా రంగాన్ని, కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం ప్రజా ఉద్యమం రూపకల్పన చేసే విధంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు అనుబంధం) రాష్ట్ర నాలుగవ మహాసభ లలో చర్చలు జరగాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక సమస్యలను పరిష్కరించే కార్యక్రమాలకు సంబంధించిన తీర్మానాలు మహాసభలో ఆమోదం పొందాలని తెలంగాణ ఆర్టీసీ కార్మిక వర్గానికి మహాసభలు ఐక్యపోరాటాల సందేశం అందించాలని అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య పిలుపునిచ్చారు.

శనివారం ఉదయం ఖమ్మం లోని నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,యర్రా శ్రీకాంత్ ప్రాంగణం (ఐఎంఏ హాల్ )లో వీరాంజనేయులు అధ్యక్షతన ప్రారంభమైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలో ఆర్.లక్ష్మయ్య ప్రధాన వక్తగా పాల్గొన్నారు. మహాసభల ప్రారంభ సూచికంగా రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అరుణారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతినిధులందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటైన ప్రారంభసభలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి అతిథులను వేదికపై ఆహ్వానించారు. మహాసభలో నేపాల్ దేవ్ భట్టాచార్య, యర్రా శ్రీకాంత్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానవక్త లక్ష్మయ్య మాట్లాడుతూ, 2019 మోటారు వాహనాల చట్టం సవరణలతో కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా దేశంలో ఉన్న ఆర్టీసీలకు సమాధి కట్టే సవరణలు చేసిందని ఆరోపించారు. అక్రమ రవాణాను సక్రమ రవాణాగా చేసే విధానాలు అవలంభిస్తోందని దుయ్యబట్టారు.

2లో

# పదేండ్లుగా భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన



2లో

●భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం: భూ భారతికి ప్రజల నుండి 8.58 లక్షల దరఖాస్తులు ● రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై స్పష్టత.. రైతులకు న్యాయం ●రైతుల వద్దకే వెళ్లిన రెవెన్యూ అధికారులు.. ఉచితంగా దరఖాస్తుల స్వీకరణ: మంత్రి పొంగులేటి

# కేసీఆర్, కేటీఆర్‌కు ఇంకా ఎందుకు నోటీసులు ఇవ్వలేదు

### హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్‌ట్యాపింగ్: బండి సంజయ్




**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పింది తానేనన్నారు. "హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్‌ట్యాపింగ్ జరిగింది. ప్రభాకర్‌రావు చాలా మంది జీవితాలను నాశనం చేశారు. భారాస నేతలు, వారి భార్యల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలి. పెద్దాయన చెబితే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఇప్పటికే రాధాకిషన్ చెప్పారు.

2లో

# 30 శాతం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయాలి

● సున్నా నాగేశ్వరరావు





**ఖమ్మం బ్యూరో,21 జూన్ (కెరటం న్యూస్):** వానా కాలం పంటలకు పెట్టుబడి కోసం రైతు భరోసా క్రింద ప్రభుత్వం రైతులకు యిచ్చిన డబ్బులు రైతులకే యివ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వర రావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల ఎకౌంట్లలో ప్రభుత్వం వేసిన రైతు భరోసా డబ్బులను రైతులు తీసుకోకుండా బ్యాంకులు హెూల్డ్‌లో పెట్టి అడ్డుకోవటాన్ని ఆయన ఖండించారు. ఈ సమస్య ప్రధానంగా ప్రభుత్వం రుణమాఫీ చేయని రైతులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం రుణమాఫీ చేయక, రైతు భరోసా కూడా రాక కొత్తరుణాలు బ్యాంకులు యివ్వక మూడు రకాలుగా రైతులు ఆందోళన పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బ్యాంకులకు ఆదేశాలు యిచ్చి రైతు భరోసా అందేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 30శాతానికి పైగా రైతులకు రుణమాఫీ ప్రభుత్వం చేయలేదన్నారు ప్రభుత్వం కుంటి సాకులు మాని రుణమాఫీ చేయని రైతులందరికీ 2 లక్షలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు రుణభారంతో కృంగిపోవటమే కాక కొత్త రుణం దొరక్క సంక్షోభంలోకి వెళతారని అన్నారు.




## ప్రపంచ శాంతికి

2లో

# యోగ దిక్సూచి

●విశాఖ ఆర్కే బీచ్‌లో అద్భుతంగా యోగాంధ్ర ●ప్రపంచానికి 'మానవాళి కోసం యోగా 2.0' పిలుపు ●175 దేశాలకు యోగ సందేశం - మానవత్వానికి మార్గం యోగా ●చంద్రబాబు, పవన్, లోకేష్‌లకు మోదీ అభినందనలు ●నూనె పదార్థాలు తగ్గించండి -ఆరోగ్యానికి యోగ అవశ్యకం : మోదీ సూచన

**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలో ఆర్కే బీచ్ వద్ద యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్ర బాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , పలువురు మంత్రులతో పాటు లక్షలాదిమంది కూడా హాజరై యోగాసనాలు వేశారు

ఈ సందర్భంగా ప్రధాన మోడీ మాట్లాడుతూ ఈ యోగా దినోత్సవం 'మానవాళి కోసం యోగా 2.0' కు నాంది పలకాలని, దీని ద్వారా అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని అంతర్జాతీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు. .యోగ అనేది ప్రపంచాన్ని కలుపుతుంది.. 175 దేశాలలో యోగా చేయడం సాధారణ విషయం కాదు అంటూ తెలిపారు. ఇదంతా కూడా మనతోనే సాధ్యమైందని వెల్లడించారు.

## ప్రపంచ శాంతికి యోగ దిక్సూచి - ప్రధాని మోడీ

మొదటి పేజీ తరువాయి

నేవీకి చెందిన నౌకలలో కూడా యోగాసనాలు వేస్తూ ఉన్నారు. యోగాంధ్రను నిర్వహించిన చంద్రబాబు, పవన్, లోకేష్ లకు అభినందనలు అంటూ తెలిపారు.అందరి క్షేమమే నా కర్తవ్యం అని భారతీయ సంస్కృతి నేర్పిందని ప్రపంచంలో ఏదో ఒక సమస్యను ఎప్పుడూ ఎదుర్కొంటూ ఉంటుంది.ఇలాంటి పరిస్థితులలోనే యోగ శాంతికి తోడ్పడుతుందని తెలిపారు మోదీ.యోగ మనలో మానవత్వాన్ని పెంచుతుంది. వ్యక్తిగత క్రమశిక్షణకు చాలా అద్భుతంగా ఉపయోగపడుతుంది అంటూ వెల్లడించారు.నేను అనే వాటి నుంచి మనం అనే భావనకు తీసుకువెళ్లే ఒక ఆయుధమే యోగ.ప్రపంచానికి పెద్ద సమస్యగా మారినటువంటిదే ఒబేసిటీ.. మనం తీసుకునే ఆహారంలో నూనె పదార్థాలు 10 శాతం తగ్గించాలి యోగాను ప్రతిరోజు ఉదయం తప్పకుండా ఒక ఉద్యమంలో చేస్తే అందరి ఆరోగ్యం కూడా బాగుంటుంది అంటూ వెల్లడించారు.

విశాఖపట్నం సాగర్ తీరంలో 11వ అంతర్జాతీయయోగా దినోత్సవం చాలా గ్రాండ్ గా జరిగింది. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 28 కిలోమీటర్ల వరకు సుమారుగా ఐదు లక్షల మందితో యోగాసనాలు వేశారు.

## ఆర్టీసీ పరిరక్షణ కార్మిక చట్టాల రక్షణ కోసం పోరాటాలు

### ఎఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య పిలుపు



**ఖమ్మం టౌన్,21 జూన్ (కెరటం న్యూస్):** ప్రజా రవాణా రంగాన్ని, కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం ప్రజా ఉద్యమం రూపకల్పన చేసే విధంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు అనుబంధం) రాష్ట్ర నాలుగవ మహాసభ లలో చర్చలు జరగాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక సమస్యలను పరిష్కరించే కార్యక్రమాలకు సంబంధించిన తీర్మానాలు మహాసభలో ఆమోదం పొందాలని తెలంగాణ ఆర్టీసీ కార్మిక వర్గానికి మహాసభలు ఐక్యపోరాటాల సందేశం అందించాలని అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య పిలుపునిచ్చారు.

శనివారం ఉదయం ఖమ్మం లోని నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,యర్రా శ్రీకాంత్ ప్రాంగణం (ఐఎంఏ హాల్ )లో వీరాంజనేయులు అధ్యక్షతన ప్రారంభమైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలో ఆర్.లక్ష్మయ్య ప్రధాన వక్తగా పాల్గొన్నారు.మహాసభల ప్రారంభ సూచికంగా రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అరుణారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతినిధులందరూ అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటైన ప్రారంభసభలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి అతిథులను వేదికపై ఆహ్వానించారు. మహాసభలో నేపాల్ దేవ్ భట్టాచార్య, యర్రా శ్రీకాంత్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానవక్త లక్ష్మయ్య మాట్లాడుతూ, 2019 మోటారు వాహనాల చట్టం సవరణలతో కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా దేశంలో ఉన్న ఆర్టీసీలకు సమాధి కట్టే సవరణలు చేసిందని ఆరోపించారు. అక్రమ రవాణాను సక్రమ రవాణాగా చేసే విధానాలు అవలంభిస్తోందని దుయ్యబట్టారు ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ప్రవేట్ ఆపరేటర్లను, అగ్రిగ్రేటెడ్ ట్రాన్స్ పోర్ట్ పాలసీ పేరుతో ఊబర్, ఓలా లాంటి సంస్థలతో పాటు,బహుళ జాతి రవాణా సంస్థలు కూడా భారత రవాణా రంగంలో చొరబడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకోవాలని, ఆ విధానాలు మన రవాణా రంగానికి ఏ విధంగా నష్టం చేస్తున్నాయో ఆలోచించాలని, ఏ రాజకీయ విధానాలు కార్మిక వర్గానికి నష్టదాయకంగా ఉన్నాయో,ఏ రాజకీయ విధానాలు కార్మిక వర్గానికి అండగా ఉంటున్నాయో తెలుసుకోవాలన్నారు. భారతదేశంలో రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం విజయం సాధించినట్లుగా, భారత కార్మిక వర్గం కూడా తమకు నష్టదాయకమైన లేబర్ కోడ్ లను రద్దు చేసేంతవరకూ కార్మిక కర్షక మైత్రితో సమరశీల పోరాటాలు నిర్వహించాలని జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మిక వర్గం మొత్తం పాల్గొనే విధంగా మహాసభలో పాల్గొన్న ప్రతినిధులందరూ కార్మిక వర్గాన్ని చైతన్యం చేయాలని ఖమ్మం లో జరుగుతున్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభలు జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభల ప్రారంభ సందర్భంగా సౌహార్థ సందేశం అందించడానికి ఆర్టీసీ లోని తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు థామస్ రెడ్డి,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టియుసి అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు పాల్గొన్నారు.

ఆహ్వాన సంఘం తరపున గుండు మాధవరావు వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు, సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పి శ్రీకాంత్, ఏపీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ అధ్యక్షులు సిహెచ్. సుందరయ్య ఎస్ డబ్ల్యూ ఎఫ్ పూర్వ అధ్యక్షులు ఎం ఎన్ రెడ్డి,పూర్వ కార్యదర్శులు వి.రాములు, ఎంవీఎస్ఎస్ నారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా పద్మావతి,ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి,నాయకులు బిక్షపతి గౌడ్,బత్తుల సుధాకర్,ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్,ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.విక్రం,ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్,ఆహ్వాన సంఘం కోశాధికారి గుగ్గిళ్ళ రోశయ్య,నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, వి.సురేష్,తోకల బాబు, రామకృష్ణ (ఆర్కేనాయుడు) సైదమ్మ,పర్వీనా, రమా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేబీఆర్ పార్కుకు జయశంకర్ సార్ పేరు పెట్టాలె



**సర్కారు స్పందించకుంటే**
**ఆ పని మేమే చేస్తం**
**పార్కు ముందు విగ్రహం కూడా పెట్టాలె**
**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్**

**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** కేబీఆర్ పార్కుకు ప్రొఫెసర్ జయశంకర్ పార్కుగా నామకరణం చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. శనివారం కేబీఆర్ పార్కు వద్ద తీన్మార్ మల్లన్న, బీసీ నాయకులతో కలిసి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. కేబీఆర్ పార్కు పేరును కాంగ్రెస్ ప్రభుత్వం మార్చని పక్షంలో ఆ పని తామే చేస్తామన్నారు. వెంటనే కేబీఆర్ పార్క్ ముందు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కూడా పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాసు బ్రహ్మానంద రెడ్డి విగ్రహాన్ని జేసీబీలతో పెకిలించి అవతల పాడేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఆ తర్వాత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం పెడతామని స్పష్టం చేశారు. కేబీఆర్ పార్క్ ఒక్కటే కాదని, హైదరాబాదులో ఉన్న అన్ని పార్కులకు తెలంగాణ ఉద్యమకారుల పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్స్, హొటల్స్, ఏరియాల పేర్లు కూడా మార్చాలన్నారు.

## స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు.

టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో..

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు.

శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది..

కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు.

వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం..

వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు.

తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్ ఉంది..

బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

## విద్యుత్ రంగంలో దేశానికే తెలంగాణ దిక్సూచీ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో దేశానికి దిక్సూచి కావాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతోందని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ప్రజాభవన్‌లో శనివారం విద్యుత్ ఉద్యోగులకు డీఏ ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు , పెన్షనర్లకు 1.944 శాతానికి డీఏని పెంచినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

16.018% శాతానికి చేరిన డీఏ

భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఈ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్ల తో పాటు ఆర్టిజన్స్ కు వర్తిస్తుందని అన్నారు. గతంలో 14.074% గా ఉన్న డీఏ ను 16.018% శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఏతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని చెప్పారు. అయినా ఉద్యోగుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

రెండు వేల మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగింది

భట్టి విక్రమార్క మాట్లాడుతూ మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అనివార్యమైందన్నారు. 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ రాగా, 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఓ కుటుంబం మాదిరిగా శ్రమించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ తీవ్రంగా పెరగనుందని అన్నారు.

మరో ఐదేళ్లలో 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్

రాష్ట్రంలో 2029-30 నాటికి 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడ నుందని భట్టి అంచనా వేశారు. 2034-35 నాటికి 33, 773 మెగావాట్ల డిమాండ్ ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చిందని వివరించారు. భవిష్యత్తు డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటి నుంచే రాష్ట్ర ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 తీసుకువచ్చి 2029-30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.

భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. కార్యక్రమంలో జెన్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, 1104 యూనియన్ నేత సాయిబాబా, 327 యూనియన్ నాయకులు శ్రీధర్ , పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుడు బేసిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకుడు శ్యామ్ మనోహర్, 1535 యూనియన్ నాయకులు వజీర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు సత్యనారాయణ, టీఆర్‌వీకేఎస్ యూనియన్ నాయకులు కరెంటు రావు తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందని దుష్ప్రచారం.. శ్రీధర్ బాబు



**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందంటూ కొందరు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. అలాంటి వారు ఒక్కసారి కళ్లు తెరిచి వాస్తవాలు తెలుసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. శనివారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో "టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్ పో 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో రియల్ ఎస్టేట్ అండ్ ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగంలో 15.4 శాతం వృద్ధి రేటు నమోదు అయ్యిందని తెలిపారు. నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి చెందిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ రంగం రూ.80వేల కోట్లు సమకూర్చుతోందని, తెలంగాణ సర్వీసెస్ ఎకానమీలో ఈ రంగం వాటా 24.9 శాతం అని తెలిపారు.

ప్రస్తుతం రెరా దగ్గర 9744 రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు రిజిస్టర్ అయ్యాయని, ఇవి గణాంకాలు కాదు.. మా హయాంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నెమ్మదించిందటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి చెంప దెబ్బ అని వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒక్క హైదరాబాద్ లోనే 5,900 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. మొత్తం రిజిస్ట్రేషన్లలో రూ.కోటి, అంత కంటే ఎక్కువ ధర గల ఇళ్ల వాటా 18 శాతంగా ఉందని తెలిపారు. ఈ తరహా ఇళ్ల కొనుగోలులో వార్షిక వృద్ధి రేటు 58 శాతంగా నమోదు అయ్యిందని నైట్ ఫ్రాంక్ నివేదిక వెల్లడించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని అన్నారు. తొలి దశలో 4.16 లక్షలు ఇచ్చామన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న నిర్మాణ రంగం అని, దాని అభివృద్ధికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులను తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 'ఈ వేదిక ద్వారా బిల్డర్లు, కొనుగోలుదారులకు ఒక్కటి స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ప్రభుత్వం మీ వెంట ఉంది. నిర్మాణ రంగ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా సిద్ధంగా ఉంది. ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. ధైర్యంగా అడుగు ముందుకు వేయండి"అని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గండ్ర సత్యనారాయణ రావు, క్రెడాయ్ ప్రెసిడెంట్ జైదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్‌కు ఇంకా ఎందుకు నోటీసులు ఇవ్వలేదు

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్, కేటీఆర్‌కు ఇంకా ఎందుకు నోటీసులు ఇవ్వలేదు. ఫోన్ ట్యాపింగ్‌కు వారే కారణం.సీఎంవోను అడ్డాగా చేసుకుని ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం మర్యాదలు చేయడం ఆపాలి. పేపర్ లీక్ కేసులో ఆయన ఆదేశాలతోనే నన్ను అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభాకర్‌రావు అండ్ కోను కాపాడే ప్రయత్నాలు చేస్తోంది. ప్రభాకర్‌రావు భారత్‌కు వచ్చేముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్లారు? నాకు సిట్ అధికారుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వారు వచ్చి విచారిస్తామన్నారు" అని బండి సంజయ్ తెలిపారు.

## ఆ నీళ్లను మళ్లిస్తాం.. పాక్ గొంతు ఎండాల్సిందే: అమిత్ షా



**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లూ దాయాది అన్యాయంగా నీళ్లు అందుకుందని, ఇకపై నీటి కొరతతో అల్లాడిపోవాల్సిందేనని దుయ్యబట్టారు.

ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా ఈ ఒప్పందం నిలిపివేత గురించి ప్రస్తావించారు. "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం. కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే విషయాన్ని పొందుపరిచారు. కానీ, ఒకసారి దీన్ని ఉల్లంఘిస్తే రక్షించడానికి ఇంకేమీ ఉండదు" అని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. "భారత్‌కు హక్కుగా లభించిన నీటిని సమర్థంగా వినియోగిస్తాం. కెనాల్‌ను నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తాం. ఇన్నాళ్లూ పాక్ అన్యాయంగా నీటిని అందుకుంది. ఇకపై ఆ దేశం గొంతు ఎండాల్సిందే" అని అమిత్ షా దుయ్యబట్టారు.

## స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరు క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకుంటున్నాం: డీజీపీ జితేందర్



**న్యూస్ డెస్క్,21 జూన్ (కెరటం న్యూస్):** ప్రజల కోసం పని చేసే పోలీసు అధికారులను వారు ఎప్పుడూ అభిమానిస్తారని తెలంగాణ డీజీపీ జితేందర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఇన్‌స్పెక్టర్లతో డీజీపీ సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో గత కొంతకాలంగా డీజీపీ సమావేశమవుతూ.. వారికి వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు.

డీజీపీతో పాటు మరికొందరు అధికారులు వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. దాదాపు 80 శాతం మంది ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ పూర్తి చేశామని డీజీపీ తెలిపారు. సిద్దిపేట, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నారాయణపేట, సూర్యాపేట జిల్లాల్లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లందరికీ ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, బాధితులను రక్షిస్తూ పనిచేయాలని డీజీపీ సూచించారు. వారి పని తీరును క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకుంటున్నామని, దాదాపు పది పోలీస్ స్టేషన్లపై ప్రజలు వందశాతం సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లు ప్రజల ఆదరణ పొందాలని సూచించారు.

## జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి



**హైదరాబాద్ బ్యూరో,21 జూన్ (కెరటం న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి మారుపేరు, సామాజిక న్యాయానికి నిలువెత్తు సాక్ష్యం, విద్యారంగంలో మార్గదర్శి అయిన ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన ఎంతో కృషి చేశారని వారి సేవలను ఈ సందర్భంగా నామ స్మరించుకున్నారు. ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించి, నాడు కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తూ, అచంచల సంకల్పంతో ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము అని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతాలతో ప్రాణం పోసిన జయశంకర్ ఉద్యమ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆచార్యుడిగా, ఆలోచనాత్మక నేతగా, సంఘ సేవాకుడిగా ప్రజల మనసులో నిలిచిపోయారని అని ఆయన కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలని బహుజన వర్గాల అభ్యుదయానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి ఆయన స్ఫూర్తి అంటూ నామ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో శాంతియుతంగా, ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా ఆయన పోరాటం చేశారని గుర్తుచేశారు.

## కౌశిక్ రెడ్డి అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం



### -మాజీ ఎంపీ నామ

**హైదరాబాద్ బ్యూరో,21 జూన్ (కెరటం న్యూస్):** ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరిపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేయడం ద్వారా ప్రజల గొంతును అణిచివేయాలన్న ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇలాంటి చర్యలకు ప్రజలు తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని నామ పేర్కొన్నారు. పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని, ఆయనపై పెట్టిన అన్ని తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కుట్రలతో బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం ఇంకా ఉధృతమవుతుందని నామ స్పష్టం చేశారు.

## ఐపీఎస్ టీఎస్ బీ రాష్ట్ర అధ్యక్షులుగా డా.కంభంపాటి నారాయణ రావు



**ఖమ్మం బ్యూరో,21 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా ఖమ్మం నాగరానికి చందిన సీనియర్ మానసిక వైద్యులు డా. కంభంపాటి నారాయణ రావు నేడు పదవి బాధ్యతలు స్వీకరించారు. శనివారం మమత మెడికల్ కాలేజీ లో జరిగిన రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి మమత చైర్మన్ పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిధిగా గా హాజరయ్యారు అలానే మానసిక వైద్యుల సౌత్ జోన్ అధ్యక్షకార్యదర్సులు డా ఉమశంకర్, డా జార్జ్ రెడ్డి, సీనియర్ వైద్యులు డా. ప్రసాద్ రావు హాజరు అయినారు, ఖమ్మం నాగరానికి చందిన ప్రముఖ మానసిక వైద్యులు డా. సతీష్ బాబు, డా కంభంపాటి నారాయణ రావు ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర సదస్సు రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది అని దీనికి రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 500 మంది మానసిక వైద్యులు పీజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని, అలానే లెక్చర్ లు ఇవ్వటానికి దేశా నలుమూలలనుండి ప్రముఖులు విచేసారని తెలిపారు వృద్దులల్లో వచ్చే మానసిక సమస్యల గురించి చర్చించి అవగాహన పెంచు కోవటం జరుగుతుంది అని తెలిపారు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చెప్పటిన ఖమ్మం ఐఎంఏ అధ్యక్షులు డా. కంభంపాటి నారాయణ రావు ని నగర ప్రముఖులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసినారు.

## కౌశిక్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

### బీఆర్ఎస్ నేత పోట్ల



**కొణిజర్ల,21 జూన్ (కెరటం న్యూస్):** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపోట్ల శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసి పోట్ల కవిత విమర్శించారు.ఎలాంటి నోటీసులు లేకుండా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ను అరెస్ట్ చేసిన తీరు ఆక్షేపనీయం అన్నారు.ఇది ప్రజా పాలన కాదు రాచరిక పాలన, నియంత పాలన, ఎమర్జెన్సీ పాలన అని ఆరోపించారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నింస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి కి బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో లేదు అక్రమ కేసులతో అరెస్ట్ లు చేసి మా స్థైర్యాన్ని దెబ్బ తీయలేరు, మమ్మల్ని భయపెట్టలేరని అన్నారు. మీరెన్ని అక్రమ కేసులు పెట్టిన ధైర్యంగా ఎదుర్కొంటాం. కోర్టులపై మాకు పూర్తి విశ్వాసము ఉంది.. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని వారు తెలిపారు.

## స్మార్ట్ కిడ్జ్ లో యోగాసనాలతో జోష్



**ఖమ్మం ఎడ్యుకేషన్,21 జూన్ (కెరటం న్యూస్):** ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో యోగాసనాలతో జోష్ నిండింది. పాఠశాల చిన్నారులు పలు రకాల యోగాసనాలు చేస్తూ అందరిని అబ్బురపరిచారు. 12 రకాల సూర్య నమస్కారాల భంగిమలు చేస్తూ చిన్నారులు ఆకట్టుకున్నారు. ఉచ్వాస నిస్వాసలతో ప్రాణాయామం, ముద్రలు, ధ్యానం నిర్వహించిన చిన్నారులు పాఠశాల ఆవరణంలో ఉత్సాహంగా గడిపారు. యోగా దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విశ్వం అంతటికి మన దేశం అందించిన గొప్ప బహుమానం యోగా అని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. యోగాసనాలతో శారీరక దృఢత్వం, ప్రాణాయామం, ధ్యానంతో మానసిక ఉత్సాహం పెరిగి నిత్య ఆరోగ్యాన్ని కలిగి ఉంటామని తెలియజేశారు. తమ పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో యోగాసనాలు చేయడం వారికి యోగ పట్ల ఉన్న ఉత్సాహాన్ని తెలియజేస్తున్నదని తెలిపారు. ప్రపంచంలో 200 దేశాలలో యోగా దినోత్సవం నిర్వహించడం ద్వారా మన దేశ ఖ్యాతి ఇనుమడింప చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






## శ్రీ గ్లోబల్ హై స్కూల్ లో యోగా దినోత్సవ వేడుకలు



**చింతకాని,21 జూన్ (కెరటం న్యూస్):** చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని శ్రీ గ్లోబల్ హైస్కూల్లో 11వ అంతర్జాతీయ యోగా వేడుకలను ఘనంగా జరిగాయి. ప్రతిరోజు యోగా చేయటం వలన శారీరిక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరిగి ఒత్తిడి తగ్గుతుందని ముఖ్యంగా పిల్లలు ఈ యొక్క యోగానీ ప్రతిరోజు వారి యొక్క జీవితంలో అలవర్చుకున్నట్లయితే శరీరం నిత్యం ఉత్తేజంగా ఉంచుకోవడానికి ఓ మంచి సాధనమని ఒక్కొక్క ఆసనంలో ఒక్కొక్క హెల్త్ బెనిఫిట్స్ ఉంటుందని పాఠశాల కరస్పాండెంట్ అయిన ఇనుకుల దివాకర్ రెడ్డి వివరించారు. పిల్లలు వేసినటువంటి వివిధ ఆసనాలను పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ అయినటువంటి వాహిని , సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ అయినటువంటి తన్నీరు రామారావు, వైస్ ప్రిన్సిపాల్ చాపలమడుగు తిరుపతిరావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శలో యోగా దినోత్సవం



**చింతకాని,21 జూన్ (కెరటం న్యూస్):** విద్యార్థుల మనోవికాసానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో యోగ విశిష్టతను తెలుపుతూ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే యోగ చేయించారు. యోగా జ్ఞాన సంపద విద్యార్థులకు, యువతకు ఎంతో అవసరమని తెలిపారు. యోగా విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. యోగా వల్ల శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. యోగా చేయటం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు జొన్నలగడ్డ శ్రీనివాస్, అమరబోయిన సురేష్, పార్వతి, నాగదుర్గ, త్రివేణి, శైలజ, చందన, సుజాత, ప్రశాంతి పాల్గొన్నారు.

## యోగా అనేది ఆరోగ్య మార్గం

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

### ఖమ్మంలో వైభవంగా యోగా దినోత్సవం

### యోగాసనాల్లో ఉత్సాహం గా పాల్గొన్న యువత



**ఖమ్మం టౌన్,21 జూన్ (కెరటం న్యూస్):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కాలేజ్ బొమ్మ క్యాంపస్ ప్రాంగణం ఆధ్యాత్మిక శాంతి, ఆరోగ్య సందేశాలతో నిండిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యోగా వేడుకల్లో భాగంగా, ఖమ్మా జిల్లా నేతలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యోగా సాధకులు పెద్ద ఎత్తున పాల్గొని యోగా అనుభూతిని పంచుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం యోగా ప్రాముఖ్యతను ప్రజల్లో ప్రతిధ్వనించేలా సాగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ ం "యోగం మన భారతీయ సంస్కృతికి అంతర్భాగం. ఇది ఆరోగ్యానికి మూలస్తంభం మాత్రమే కాదు... జీవితం పట్ల మన దృక్పథాన్ని మార్చే సాధనం. మన దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టే స్థాయికి యోగా ఎదగడం ప్రతి భారతీయుడిగా మాకు గర్వకారణం. నేటి ఉదయం ఖమ్మం వేదికగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం యోగా పట్ల ప్రజల్లో పెరిగిన అవగాహనకు నిదర్శనం. యోగా జీవిత శైలిలో భాగంగా మారితేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. ప్రతి ఇంట్లో ఒకరు యోగా చేయడం మొదలుపెడితే కుటుంబం మొత్తం ఆరోగ్యవంతంగా ఉంటుంది. ఇది మందులపై ఆధారపడే జీవనశైలి కాదు%ొ% సహజసిద్ధమైన జీవనబోధ" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు దేవకి వాసుదేవారావు , యువ నాయకుడు ఉదయ్ ప్రతాప్ , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక , ప్రైవేట్ లెక్చరర్లు, టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోయాల వెంకట్ పాల్గొన్నారు. విద్యార్థులు, యోగా నిపుణులు, జిల్లా%-%మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువుల ఆధ్వర్యంలో పలు ఆసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించడమేకాకుండా వాటి ఉపయోగాలను వివరించారు.



## కౌశిక్ రెడ్డి అరెస్టు అక్రమం - ఎంపీ వద్దిరాజు ఖండన



**హైదరాబాద్ బ్యూరో,21 జూన్ (కెరటం న్యూస్):** హుజూరాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న కౌశిక్ రెడ్డిని శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్ట్ చేశారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా,రైతు, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగడుతున్న కౌశిక్ రెడ్డిపై పాలకులు అక్రమ కేసులు బనాయించి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు.పాలకుల తప్పిదాలను ప్రశ్నించే, ఎత్తిచూపే సోషల్ మీడియా వారియర్స్, ప్రజాస్వామికవాదులు, బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని ఆవేదన వెలిబుచ్చారు. ఇకనైనా ఇటువంటి కక్షపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాల్సిందిగా పాలకులకు ఎంపీ వద్దిరాజు సూచించారు.

## భారతీయ సంస్కృతిలో భాగం యోగా

### సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్ వీ నాగేంద్ర కుమార్

### సర్వజ్ఞ పాఠశాలలో యోగా డే వేడుకలు



**ఖమ్మం టౌన్,21 జూన్ (కెరటం న్యూస్):** ఖమ్మం విడివోస్ కాలనీలో కల సర్వజ్ఞ స్కూల్ లో యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. యోగ గురువు పర్యవేక్షణలో విద్యార్థులచేత పద్మాసనము, భుజంగాసనము, వజ్రాసనము మొదలగు కొన్ని రకాల ఆసనాలను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమయిన యోగా నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని మానసిక రుగ్మతలకు యోగా ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని యోగా ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. శారీరిక మానసిక వికాసానికి, శ్రేయస్సుకు యోగా తోడ్పడుతుందని చాలా బాగా తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ శ్రీమతి నీలిమ గారు మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, ఒత్తిడి తగ్గుతుందని, శారీరక దృఢత్వం చేకూరుతుందని, ఎంతో చక్కగా ఆరోజు యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలియజేశారు. యోగా మన సంస్కృతిలో ఒక అంతర్జాతీయ భాగమని వివరించారు. ఈరోజు యొక్క విశిష్టతను మరియు దీనిని ఎందుకు జరుపుకుంటాము అని తెలియజేయడం మా యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. అతి చిన్న వయస్సు నుండి యోగాను అలవర్చుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతమైన జీవన శైలిని భవిష్యత్తులో పెంపొందించుకోగలరని ప్రిన్సిపాల్ గారు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.

కెరటం న్యూస్

ఆదివారం 22 జూన్ 2025

## ఎస్సీ బాలుర హాస్టల్ (బి)లో ఘనంగా యోగా డే



**ఖమ్మం టౌన్,21 జూన్ (కెరటం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) నందు వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రుక్మారావు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది, శారీరకంగా దృఢంగా తయారవుతారు, కావున ప్రతి విద్యార్థి యోగాను అలవాటు చేసుకోవాలని, హాస్టల్ నందు వారంలో ఒకరోజు తప్పనిసరిగా యోగ డే ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థులతో పాటు నాలుగో తరగతి సిబ్బంది తిరుపతిరావు, నరేష్, వెంకన్న, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య యోగ త్రివేణి



**ఖమ్మం టౌన్,21 జూన్ (కెరటం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ యోగ శిక్షకులు మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యురాలు మమత విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరి చేత సూర్య నమస్కారాలు ప్రాణాయామం వివిధ రకాల ఆసనాలు ధ్యానం సాధన చేయించారు. గత వారం రోజులుగా ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు యోగా ట్రైనర్ ఆధ్వర్యంలో యోగాసనాలు నేర్పించారు. శనివారం ముగింపు కార్యక్రమం లో యోగా వలన మానవ మేదస్సు శారీరక, మానసిక దృఢత్వం కలిగి మానవుడు ఉన్నతంగా ఎదుగుతాడు. మానవ జీవితంలో యోగ యొక్క ప్రాముఖ్యత ఎలాంటిది యోగా ద్వారా మానవుని యొక్క మానసిక శారీరక వికాసం ఎలా జరుగుతుంది అనే అంశాలను త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మధ్య ఆసనాలలో పోటీలు నిర్వహించారు పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతీయ యోగ శాస్త్రం ప్రపంచానికి జీవన మార్గాన్ని నిర్దేశించిందని అన్నారు. కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇన్చార్జి ఛార్లెస్, సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పెళ్లిరోజు వేడుకలు



**వరంగల్ బ్యూరో,21 జూన్ (కెరటం న్యూస్):** రాజ్యసభ సభ్యులు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వివాహ వార్షికోత్సవం సందర్భంగా రవిచంద్ర యూత్ వింగ్ ఆధ్వర్యంలో ప్రముఖ దేవస్థానమైన శ్రీ ఓరుగల్లు భద్రకాళి దేవాలయంలో వేద పండితులు నాగరాజ్ శర్మ,అరవింద్ శర్మ ఆధ్వర్యంలో రవిచంద్ర విజయలక్ష్మి గోత్రనామాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద ఆశీర్వచనం తో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు, అనంతరం దేవాలయ ప్రాంగణంలో సుమారు 1000 మంది భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్,యూత్ వింగ్ సభ్యులు సిరిమల్ల కిరణ్, ఏరుకొండ వినయ్. నాగపురి రమేష్ గౌడ్. నానావరపు సందీప్, వడ్లకొండ శ్రీకర్ గౌడ్. మహేష్. శివాజీ. శ్రవణ్. ఆరెల్లి సుభాష్. చింటూ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని పునరుద్ధరించాలి

### మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం



**ఖమ్మం టౌన్,21 జూన్ (కెరటం న్యూస్):** శనివారం సెక్రటేరియట్లో మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ని కలిసి ఖమ్మం జిల్లా అంబేద్కర్ భవనం కొత్తగా నిర్మించాలి అన్ని హంగులతో నిర్మించాలని తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు రాష్ట్ర అధ్యక్షులు సర్వయ్య, విద్యార్థి నాయకులు వెంకట్ , మహేష్ , సత్యం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలోని కూర్గ్ లో సమావేశానికి ఎంపీ వద్దిరాజు

### పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో పాల్గొన్న ఎంపీ



**హైదరాబాద్ బ్యూరో,21 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కర్ణాటకలోని కొడగు (కూర్గ్)లో పర్యటిస్తున్నారు. పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులు తమ అధ్యయన యాత్రలో భాగంగా శనివారం దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో ఒకటైన కూర్గ్ చేరుకున్నారు.స్థాయి సంఘం నాలుగు రోజుల అధ్యయన యాత్ర కర్ణాటకలోని మంగళూరులో శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసింది. కూర్గ్ చేరుకున్న సంఘం సభ్యులు ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షతన మెడికెరి (మెరికర) పట్టణంలో సమావేశమయ్యారు. ఆయిల్, గ్యాస్ ఉత్పత్తులను వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకెళ్లి నాణ్యమైన, మెరుగైన సేవలందించే అంశాలపై సమావేశంలో చర్చించారు. నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి కల్తీ కి తావు లేకుండా, ప్రమాదాలకు చోటివ్వకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా.. ప్రమాదాల నివారణకు వినియోగదారులలో మరింత అవగాహన పెంపొందించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సమావేశంలో పలు సలహాలిచ్చారు.ఈ సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పోరేషన్,ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్, గ్యాస్ ఆథారిటీ ఇండియా లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తదితర చమురు సంస్థలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## టీం సంభవ ఫౌండేషన్ చేయుత మరువలేనిది

### రూ 2. లక్షల వ్యయంతో అంగన్వాడీ భవనాన్ని నిర్మించడం ఆనందంగా ఉంది

### ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న



**కొత్తగూడెం,21 జూన్ (కెరటం న్యూస్):** దట్టమైన అడవి ప్రాంతంలో గుత్తి కోయల పిల్లల కోసం వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ 2 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడి భవన నిర్మాణాన్ని చేపట్టడం టీం సంభవ ఫౌండేషన్ చేయుట మరవలేనిదని ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామపంచాయతీ గంగమ్మకాలనీ నందు నూతన అంగన్వాడి కేంద్ర భవనాన్ని టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటీ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న మాట్లాడారు. చత్తీస్గడ్ వలస రాష్ట్రం నుంచి వచ్చి అటవీ ప్రాంతంలో అంగన్వాడీ కేంద్రం ద్వారా విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న చిన్నారులకు సంపూర్ణ చేయూతనిస్తూ వారిని అన్ని రకాలుగా ఆదుకుంటున్న టీం సంభవ ఫౌండేషన్ సహకారం ఎంతో గర్వించదగినదని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సమాజ శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఒక్కరికి చేతులు ఇచ్చేందుకు టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీం సంభవ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సద్గురు పురుషోత్తం, సత్య ప్రసాద్, మధు, కన్స్ట్రక్షన్స్ స్పెషాలిటీస్ కంపెనీ తరపునుండి హరీష్ కుమార్, వికాస్ సింగ్, సూర్య ప్రకాష్, ప్రియా, శివాజీ, సెక్టార్ సూపర్వైజర్ శారద అంగన్వాడి టీచర్ జ్యోతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పోడు వ్యవసాయం ఆదివాసీల హక్కు

### పోడు ఉపాధి నుంచి ఆదివాసీలను దూరం చేయొద్దు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

### చుంచుపల్లి మండలంలోని అడవిప్రాంతాలైన గ్రామాల సందర్శన



**కొత్తగూడెం,21 జూన్ (కెరటం న్యూస్):** అడవులనే నమ్ముకొని పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వలస ఆదివాసీల భూములను లాక్కొని వారికి ఉపాధి లేకుండా చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అటవీశాఖ అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతి అటవీ ప్రాంతంలోని జగ్గారం, పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెం ఆదివాసీ గూడేలను శనివారం అయన సందర్శించిన అనంతరం జగ్గారం గ్రామంలో అటవీశాఖ, ఆదివాసీ కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సాబీర్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం బ్రతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చిన ఆదివాసీ కుటుంబాలు పెనగడప శివారులో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయంపై జీవిస్తున్నారని, వీరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములపై హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, జిల్లా అధికార యంత్రంగంపై ఉందన్నారు. చట్టం ప్రకారం ఒక్కో కుటుంబం తొమ్మిది ఎకరాలలోపే పోడు సాగుచేసుకొని జీవిస్తున్నారని, అటవీ శాఖా అధికారులు వీరిని పోడు నుంచి దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో వీరు సాగుచేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకోవడంతో మిగిలిని భూమిని నాలుగు గ్రామాలకు చెందిన 200 ఆదివాసీ కుటుంబాలు సాగుచేసుకొని జీవిస్తున్నారని, ఈ భూమిని సైతం లాక్కునే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. భూములలు లాక్కునే ప్రయత్నాలు మానుకొని స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకునే వెసులుబాటు కల్పించాలని, పోడు పట్టాలు మంజూరు చేయాలనీ కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, కట్టా ఉదయ్, తాజుద్దీన్, కుంచం శ్రీనివాసరావు, మూతి శ్రీనివాస్, దస్తగిరి, ఖాసీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ పార్క్ లో ఘనంగా యోగా దినోత్సవం



**కొత్తగూడెం,21 జూన్ (కెరటం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం కొత్తగూడెం సెంట్రల్ పార్క్ లో వాకర్స్ మిత్రబృందం ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాకర్స్ మిత్రులు అందరు కేక్ కట్ చేసి సమైక్యంగా యోగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాగిజావ ,జొన్న జావా పంపిణీ చేశారు. విద్యుత్ శాఖ జూనియర్ అకౌంట్స్ అధికారి,యోగ ట్రైనర్ అన్నవరపు శ్యాంప్రసాద్ ను ఈ సందర్భంగాశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, జీవి, శ్రీను, హరి, ఆనంద్, బిక్షం , బాలాజీ రామకృష్ణ,కిషన్, , నాగరాజు, వీరు, మోహన్, రాజు, సాయి, శ్రీరాములు హరికృష్ణ, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన కమిటీ ఎన్నిక

### నూతన కమిటీ అధ్యక్షుడిగా లగడపాటి రమేష్ చంద్



**కొత్తగూడెం,21 జూన్ (కెరటం న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన కమిటీ ఎన్నిక శనివారం నిర్వహించారు ఈ కమిటీ నూతన అధ్యక్షుడిగా సమాజ సేవకుడు లగడపాటి రమేష్ చందును ఎన్నుకున్నారు. కమిటీ కార్యదర్శిగా కలవల చంద్రశేఖర్, కోశాధికారి శ్రీశైలం జయ కుమార్. ను ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన నూతన సభ్యుల అభినందన సన్మాన సభలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, మొర్రిశెట్టి. మోహన్ రావు , వర్ధన్ రావు మాట్లాడుతూ ఎంతోకాలంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యుడిగా , కార్యదర్శిగా రెండుసార్లు సేవలు అందించిన లగడపాటి రమేష్ చంద్ ఈరోజు నూతన కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామం అని ఆయన ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు లయన్స్ సేవలను విస్తృతపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు జవహర్ రెడ్డి, షేక్. దస్తగిరి, బిక్కు లాల్, చెరకు. శ్రీనివాస్, మైనేని. మోహన్ రావు , వల్లబ్దాస్ దామోదర్ దాస్, కూర. శ్రీధర్, కోనేరు. నాగేశ్వరరావు, కె. వెంకన్న , చంద్ర మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.